ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 25 డిసెంబర్ 2025

# డేనియల్ పురంలో ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్న గుంత

..పండుగ ముందు కిందపడి నలుగురికి గాయాలు.

...అమృత పధకం ప్రధాన పైపులైన్ లీకేజీ.

...సి.సి.రోడ్డు క్రింద లెవెలింగ్ లేదు. ...

భారీ ప్రమాదం జరగకముందే రోడ్డు ను పరిశీలించండి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 24:** నంద్యాల పట్టణం డేనియల్ పురంలో ప్రమాదాలకు ఆ రోడ్డు ఆహ్వానం పలుకుతుంది.క్రిస్టమస్ పండుగ ముందు అటువైపు నివసిస్తున్న కొందరు యువత గుంతలో పడి గాయాలపాలైనట్టు సమాచారం.ఈ రోడ్డులోని అమృత పథకం ప్రధాన పైపు లైన్ లీక్ కావడంతో నీరు వృథాగా వెళుతున్నాయి.ప్రధానంగా ఆ సి.సి.రోడ్డు క్రింద లెవెలింగ్ లేకపోవడంతో ఒక వైపు కుంగిపోయి పెద్ద గుంత పడిపోయింది.మరో వైపు రోడ్డు క్రింద భాగం లో కూడా లెవెలింగ్ లేదని ఎప్పుడైనా క్రింగిపోయే అవకాశం ఉందని ఆ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.వివరాల్లోకి వెళితే డేనియల్ పురం ప్రధాన రహదారిలో రోడ్డు కొద్దిరోజులుగా కుంగిపోయింది.ఒకవైపు రోడ్డు కుంగిపోవడంతో అటువైపు రోడ్డుపై నిత్యం వాహనాలు వస్తుండడంతో వాటిని తప్పించుకోబోయి పలువురు క్రిందపడి గాయాల పాలవుతున్నారు.ప్రదంగా ఆ రోడ్డు లోనే అమృత పధకం ప్రధాన పైపులైన్ వెళుతుంది.ఆ పైపులైన్ లీకేజీ కావడంతో నీరు వృథాగా పోతుంది.ప్రస్తుతం భయపడాల్సింది ఏమంటే ఆ సి.సి.రోడ్డు క్రింద సరైన లెవెలింగ్ లేకపోవడంతో ఒకవైపు కుంగిపోయింది.అటువైపు ఉన్న రోడ్డు క్రింద కూడా లెవెలింగ్ లేదని ఎప్పుడైనా కృంగిపోయే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.నేతలు,అధికారులు ఇటువైపు వెళుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు.క్రిస్టమస్ పండుగ కావడంతో అటువైపు వెళ్లాలంటేనే భయపడేపరిస్తితూ నెలకొంది.విశేషం ఏమంటే డేనియల్ పురంలో అత్యధికంగా మున్సిపాలిటీలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారు అధికంగా ఉన్నా ఆ ప్రాంత సమస్య పరిష్కారం కాలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.పెద్ద ప్రమాదం జరగక ముందే అధికారులు పరిశీలించి మరమత్తులు చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## కర్నూల్ లో నూతన ఈద్గా పనులకు గ్రీన్ సిగ్నల్.

రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ కు ధన్యవాదాలు తెలిపిన ఈద్గా కమిటీ సభ్యులు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 24** వక్ఫ్ జమీన్ బచావో సంఘటన్ ప్రతినిధులు మంత్రి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసి కుర్నూలు నగరంలో నూతన ఈద్గా నిర్మాణ పనులను ప్రారంభించాలని విన్నవించుకోగా స్పందించిన రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పనులు మొదలుపెట్టుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా వక్ఫ్ జమీన్ బచావో సంఘటన్ నాయకులు మాట్లాడుతూ ముస్లింల చిరకాల కోరికైన ఈద్గా నిర్మాణం పట్ల మంత్రి ఫరూక్ గారు ప్రత్యేక శ్రద్ధ చూపడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈద్గా పనుల ప్రారంభానికి సహకరించినందుకు సంఘటన్ తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘటన్ ప్రతినిధులు షేక్ హుస్సేన్, ఎస్. మహమ్మద్ మెయిన్, షేక్ సుల్తాన్, షేక్ ఖలేందర్ బాషా, షేక్ అన్వర్ బాషా, నంద్యాల ఇమాముల సంఘం అధ్యక్షులు అంజాద్ భాషా సిద్ధికి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి పారువేట ఉత్సవ శోభాయాత్రకు ఆహ్వానం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 24:** మన ఊరు - మన గుడి - మన బాధ్యత" సంస్థ మరియు ఇంటాక్ ప్రతినిధులు బాబురావు, శేఖర్ నంద్యాలలోని టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి పారువేట ఉత్సవ శోభాయాత్రకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 26-12-2025 (శుక్రవారం) ఉదయం 9:00 గంటలకు ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని శ్రీ లక్ష్మీగణపతి ఆలయం నుండి ఈ శోభాయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. సంప్రదాయబద్ధంగా జరిగే ఈ ఉత్సవంలో చెంచులు విల్లు, బాణాలతో స్వామివారి పల్లకీని స్పృశించే అద్భుత ఘట్టం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని వివరించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మూలమట్టం చైర్మన్ పసుపులేటి నారాయణ, నంద్యాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ స్వామి నాయక్, తోటరామయ్య, పుండరీకాక్ష రెడ్డి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సిపిఐ గోస్పాడు నూతన మండల కమిటీ ఎన్నిక.





**ఆంధ్రప్రదేశ్ నంద్యాల డిసెంబర్ 24:** సిపిఐ గోస్పాడు మండల నూతన కమిటీ ఎన్నిక గోస్పాడు మండల కార్యదర్శి షేక్ జిలాని భాష అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాముడు సిపిఐ జిల్లా సమితి సభ్యులు డి శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు గోకారి ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి మండల సహాయకార్య దర్శి నక్క నాగరాజు హాజరు కావడం జరిగినది. అనంతరం సిపిఐ నంద్యాల జిల్లా సమితి సభ్యులు డి శ్రీనివాసులు జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శాఖ కార్యదర్శిగా షేక్ మౌలా శాఖ సహాయ కార్యదర్శిగా మల్యాల రమేష్ లను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం పై నాయకులు మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాలను జనవరి 18వ తేదీ తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా వారు పిలుపునిచ్చారు అదేవిధంగా మండలంలోని పలు సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఐ పార్టీ అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ మతోన్మాద శక్తులను ప్రేరేపిస్తున్నటువంటి ప్రభుత్వాల మొండి వైఖరిని ఖండిస్తూ ప్రజలకు అండగా సిపిఐ పార్టీ నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు షేక్ హుస్సేన్ బి దస్తగిరమ్మ కొలిమి హుస్సేనమ్మ పాపన్న చాకలి శేషు సురేషు మధు మంగళి వెంకటేశ్వర్లు చాకలి హుసేని తదితరులు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 24:** కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్ తరపున మార్కెఫెడ్ ఆధ్వర్యంలో 8000/ మద్దతుధరతో కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడమైనది అని జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్ తెలిపారు.నంద్యాల జిల్లాలో కంది పంట1,17,000 ఎకరాలలో దాదాపు 70562 టన్నుల దిగుబడి రావడం జరుగుతుంది అని, డీసీఎంస్ మరియు ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగినది అని తెలిపారు.జిల్లా కు 25200 టన్నులు కొనుగోలు చేసేందుకు ఉత్తర్వులు అందినట్లు మార్ఫెడ్ జిల్లా అధికారి తెలిపారు దీనికి అవసరమైన గోడౌన్లు మరియు రవాణా గురించి జాయింట్ కలెక్టర్ జిల్లా కొనుగోలు కమిటీ ఏర్పాటు చేసి రేపటి నుండి మీ యొక్క రైతుసేవాకేంద్రాలల్లో కందులు అమ్ముకోదలచినవారు రిజిస్ట్రేషన్ చేసుకోవలసిందిగా , రైతులు ఎవరు తక్కువ ధరకు అమ్మకుండా సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరడం జరిగినది.

## యూరియా ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 24:** నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి, నంద్యాల వారు నున్నా వెంకటేశ్వర్లు నంద్యాల జిల్లా కేంద్రంలో గల పలు ఎరువులు మరియు పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా శ్రీ శివ సంతోష్ రెడ్డి ఏజెన్సీస్, దుర్గా భవాని ఫెర్టిలైజర్స్ దుకాణాల యందు స్టాక్ రిజిస్టర్,బిల్ బుక్స్, రసీదులను బయో ఉత్పత్తుల కంపెనీలకు సంబంధించిన అనుమతి పత్రాలను, దుకాణం లోని నిలువలను పరిశీలించడం జరిగింది. ఆలాగే యూరియా నిల్వలను, రోజువారీ అమ్మకాలను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. యూరియా వివరాలను ప్రతీ రోజు వ్యవసాయ శాఖ వారు రూపొందించిన బోర్డు యందు అప్డేట్ చెయ్యాలని, జిల్లాలో యూరియా నిల్వలు సరిపడా ఉన్నాయని, యూరియా ఎమ్మార్పీ కంటే అధికంగా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీస్కుంటామని హెచ్చరించారు. సరైన ధ్రువ పత్రాలు సమర్పించనందున పలు బయో ఉత్పత్తుల కంపెనీలకు సంబంధించిన సుమారు 1,34,002 రూపాయల విలువ గల బయో ఉత్పత్తుల అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి నంద్యాల వారు నున్న వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అనుమతి పొందిన బయో ఉత్పతులనే దూకాన దారులు విక్రయించాలని, అదేవిధంగా బయో ఉత్పత్తుల అమ్మకాలకు అవసరమైన అన్ని ధృవ పత్రాలు దుకాణం దారులు సరిగా నిర్వహించాలని లేనిచో ఎఫ్ సి ఓ 1985 చట్టం ప్రకారం దుకాణాల లైసెన్సు రద్దు చేయుటకు సిఫార్సు చేయబడును అని హెచ్చరించడం జరిగింది. ఈ తనిఖీ లలో నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు, సాంకేతిక వ్యవసాయ అధికారి నిరంజన్ పాల్గొనటం జరిగినది.





## నంద్యాల జిల్లాస్థాయి మహిళా ఉపాధ్యాయుల త్రో బాల్ విజేత



**ఆంధ్ర ప్రగతి పాణ్యం డిసెంబర్ 24:** పాణ్యం మండలం రాష్ట్రస్థాయికి 5 మంది ఒకరు స్టాండ్ పై ఎంపిక ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు గేమ్స్ ఏర్పాటు చేయడం జరిగినది అందులో భాగంగా బుధవారం నాడు నంద్యాల పట్టణ శివారులోని ఎస్.డి.ఆర్ పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి త్రోబాల్ మహిళల త్రోబాల్ పోటీలలో ఫైనల్ మ్యాచ్ డోన్ డివిజన్ డోన్ మండలం పై వరస రెండు సెట్లు విజయం సాధించి జిల్లా స్థాయిలో మొదటి స్థానం సంపాదించడం జరిగినది. రాష్ట్రస్థాయిలో 26 జిల్లాల త్రోబాల్ పోటీలలో మన పాణ్యం మండలము నుండి 5 మంది మహిళా ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయిలో గుంటూరులో జనవరి 3 నుండి జరుగు మహిళల త్రో బాల్ పోటీలలో నంద్యాల జిల్లా జట్టు తరఫున పాల్గొంటారని 12 మంది త్రో బాల్ జట్టులో ఐదు మంది మెయిన్ ప్లేయర్స్ గా ఒకరు స్టాండ్ పైగా ఎంపిక అయినట్లు మండల విద్యాశాఖ అధికారులు కోటయ్య, సుబ్రహ్మణ్యం తెలియజేయడం జరిగినది. నంద్యాల జిల్లాలో మొదటి స్థానం సంపాదించిన పాణ్యం మండలం జట్టును నంద్యాల విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి అభినందనలు తెలియజేశారు పాణ్యం మండలం జిల్లా స్థాయిలో విజయం సాధించడం పట్ల పాణ్యం మండలంలోని వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్స్, మండలంలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం ఆనందోత్సవాలతో మహిళా త్రోబాల్ క్రీడాకారులను అభినందించడం జరిగినది.

## ఏపీ రాష్ట్ర వడ్డెర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ను కలిసినసభ్యులు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 24:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర రావు ని, అఖిలభారత ఒడ్డే ఓబన్న సేవా సమితి సభ్యులు కలిసి జిల్లా వడ్డెర్లకు సంబంధించిన పలు అంశాలపై చర్చించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ మన వడ్డెర ఐకాన్ ఓబన్న చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు బివిఎన్ రాజు, ఉపాధ్యక్షులు రోళ్ళుగొట్టి మల్లికార్జున, నంద్యాల పట్టణ అధ్యక్షులు చల్లా మద్దిలేటి, జనరల్ సెక్రటరీ కేతన సురేష్ పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా రబీ సీజన్ కు సరిపడ యూరియా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 24:**



నంద్యాల జిల్లా రబీ సీజన్ కు అవసరమయ్య యూరియా పంపిణీ కి ప్రణాళిక సిద్ధం చేసినట్టు నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లాకు 2025 - 2026 కు అన్ని పంటలకు అవసరమైన 68,777 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీకి ప్రణాళిక చేయడమైందన్నారు.నంద్యాల జిల్లాకు 30059 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగాప్రస్తితం13865 మెట్రిక్ టన్నుల యూరియాను కో ఆపరేటివ్ సొసైటీలు,అర్,ఎస్,కె,మార్క్ ఫెడ్ గోదాములు, రిటైల్,హోలోసేల్ గోదాములు,కంపెనీ గోదాముల్లో రైతులకు అవసరైన యూరియా అందుబాటులో ఉందన్నారు.నంద్యాలలో ఇప్పటివరకు ఎరువుల కొరత లేదని,దేశీయంగా ఉన్న అన్ని ఎరువుల కర్మాగారాల్లో ఉత్పత్తి అవుతుందన్నారు.విదేశాల నుండి దిగుమతులు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు.రాబోయే పంట కాలంలో రైతులకు యూరియా కొరత లేదన్నారు.నూతనంగా రూపొందించిన సాంకేతికత అభివృద్ధి పరిచినా నానో యూరియా,నానో డీఏపీ అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ప్రోత్సహిస్తున్నాయి అన్నారు.రైతులు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు బస్తా పై ముద్రించిన ఏం.అర్.పి ధరలు మాత్రమే చెల్లించాలని అన్నారు.కొనుగోలు చేసిన తర్వాత దుకాణం యజమాని వద్ద రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.డీలర్లు ఎవరైనా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన,అధిక ధరకు విక్రయించిన,కుత్రిమ కొరత సృష్టించినా లైసెన్స్ రద్దుచేసి కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ం

## ఉచిత ప్రమాద జీవిత భీమా చేయించుకోండి.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల డిసెంబర్ 24:**మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో నివసించే కార్పెంటర్లకు ఆళ్లగడ్డ కు చెందిన హరికృష్ణ టింబర్ డిపో యజమాని సుమారుగా 30 మందికి ఉచితంగా ప్రమాద జీవిత బీమా చేయించారు. ఎర్రగుంట్ల స్థానిక పోస్ట్ ఆఫీస్ నందు ఆళ్లగడ్డ ఇన్స్పెక్టర్ రామనాథ్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ కు చెందిన టింబర్ యజమాని హరికృష్ణ ప్రత్యేక చోరవ తీసుకొని వారి యొక్క కార్పెంటర్లకు ఉచితముగా ప్రమాద బీమా చేయించడం అభినందనీయమని అన్నారు. ప్రమాద జీవిత బీమా రక్ష అని తెలిపారు.దీనిని స్ఫూర్తి గా తీసుకొని దగ్గర పనిచేసే వర్కలకు ప్రమాద జీవిత బీమా చేయించి నట్లయితే కుటుంబానికి రక్షణగా ఉంటుందని తెలిపారు. హరికృష్ణ మాట్లాడుతూ కార్పెటంర్లకు అందరికీ నా బాధ్యతగా ప్రమాద బీమా చేయించాలని అనుకున్నాను అన్నారు. జనవరి ఒకటో తేదీన అందరికీ బాండ్లు ఇప్పించాలనే దేంతో పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రావు, పోస్ట్ మాస్టర్ భార్గవి, మహేంద్ర, లింగమూర్తి, ప్రేమ్ కుమార్, నాగేంద్ర, వాశీం, మరియు కార్పెంటర్లు పాల్గొన్నారు.

## నంద్యాల మీదుగా గుంతకల్లుకు రైలు నడపడం అభినందనీయం.



**ఆంధ్ర ప్రగతి బేతంచెర్ల డిసెంబర్ 24:** విశ్వ హిందూ పరిషత్,నంద్యాల జిల్లా ప్రజల అభ్యర్థన మేరకు ఉదయం మార్కాపురం,నంద్యాల మీదుగా గుంటకల్ వరకు (కసాపురం వెళ్లే భక్తులకు సదుపాయం),సాయంత్రం గుంతకల్ నుండి నంద్యాల మీదుగా మార్కాపురం వరకు రైలు ప్రయాణ సౌకర్యం కల్పించడం పట్ల జిల్లాప్రజలు హర్షం వ్యక్తం చేశారు. 57408,57407 లోకల్ ట్రైన్ ద్వారా ప్రజలకు రైలు ప్రయాణ సౌకర్యం కల్పించినందుకు నంద్యాల ఎంపీ శ్రీమతి బైరెడ్డి శబరి కి విశ్వ హిందూ పరిషత్, నంద్యాల జిల్లా ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే ఇటు అన్నవరం వైపు అటు కర్ణాటక,గోవా వైపు వెళ్లడానికి ప్రశాంతి, అమరావతి ఎక్స్ప్రెస్ లను బేతంచర్ల లో ఆపడం ద్వారా బేతంచర్ల మండల ప్రజలకు రైలు ప్రయాణ సమస్యలు తీర్చాలని ఎంపీ కి మనవి చేశారు.ఈ కార్యక్రమంలో విహెచ్పి జిల్లా అధ్యక్షుడు బుగ్గన చంద్రమౌళీశ్వర రెడ్డి,పరిషత్ సభ్యులు గౌరి హుసేన్ రెడ్డి,మారుతి శర్మ,మధుమోహన్ రెడ్డి,గూని నాగరాజు పాల్గొన్నారు.

## సిపిఐ 101 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని విజయవంతం చేయండి.

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. -సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి కె ప్రసాద్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 24:**
నంద్యాల సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ కౌన్సిల్ సభ్యుల సమావేశం సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి నాగ రాముడు సిపిఐ జిల్లా నాయకులు పి మురళీధర్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ సిపిఐ పట్టణ నాయకుడు ధనుంజయ్ హాజరు కావడం జరిగింది. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసి





101 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఈనెల 26వ తారీఖున అన్ని శాఖలలో పతావిష్కరణలు గావించి పార్టీ కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున ఆవిర్భవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారత గడ్డపై ఎన్నో వీరోచిత పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర ఉందని అన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తికై నిరంకుశ నైజాం నవాబులను గద్దె దించడానికి మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సిపిఐ దని అన్నారు. ఇటువంటి ఘన చరిత్ర గల సిపిఐ నూట ఒకటవ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ శాఖ కార్యదర్శిలు. సహాయ కార్యదర్శులు. పీఎం రమేష్ ప్రవీణ్ సాల మద్దిలేటి. మద్దయ్య చాంద్ బాషా శిక్షావలి మా భాష దానం నాగార్జున హుస్సేన్ రవి తదితరులు పాల్గొన్నారు.

## రాజేష్ (బుజ్జి)ని ఘనంగా సన్మానించిన బుగ్గ రాముడు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిశంబర్ 24:**
తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శిగా (ఆఫీస్ సెక్రటరీ) గా నూతనంగా నియమితులైన రాజేష్ (బుజ్జి) ను వైయస్ నగర్ 38వ టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు తోపాటు గోవింద నాయుడు, ఈశ్వర్ టీడీపీ నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు, నాయకులకు మధ్య సమన్వయకర్తగా రాజేష్ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారని వారు ఆకాంక్షించారు. పార్టీ అధిష్టానం రాజేష్ సేవలను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో పార్లమెంట్ పరిధిలోని పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో రాజేష్ కీలక పాత్ర పోషిస్తారని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

## సీఎం చంద్రబాబు ను మర్యాదపూర్వకంగా కలిసిన వహీద్ హుస్సేన్.

**ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 24:** కర్నూలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ షేక్ వాహీద్ హుస్సేన్ బుధవారం రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ను సచివాలయంలోని సీఎంఓ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ సంస్థాగత బలోపేతం, ముఖ్యంగా కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లా కమిటీలతో సమన్వయం చేసుకుంటూ, అందరూ కలిసి సమష్టిగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని గౌరవ ముఖ్యమంత్రి సూచించారు. పార్టీ కార్యకర్తల సమన్వయం, క్రమశిక్షణ, ప్రజల్లో ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా తీసుకెళ్లే అంశాలపై విలువైన మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా షేక్ వాహీద్ హుస్సేన్ చేస్తున్న సేవలను ముఖ్యమంత్రి అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత చురుకుగా పార్టీ మరియు ప్రభుత్వ కార్యక్రమాల అమలులో భాగస్వాములవ్వాలని సూచించారు.

## శ్రీ సంకల్ప ఒలంపియాడ్ స్కూల్లో వైభవంగా క్రిస్మస్ వేడుకలు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 24:**
నంద్యాల పట్టణంలోని శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్, సెక్టాం-24 నందు క్రిస్మస్ వేడుకలు ఎంతో ఉత్సాహంగా, ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించబడినాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం క్రిస్మస్ అలంకరణలతో ఆకర్షణీయంగా ముస్తాబైంది.విద్యార్థులు క్రిస్మస్ గీతాలు ఆలపిస్తూ, నృత్యాలు చేస్తూ తమ ప్రతిభను ప్రదర్శించారు. చిన్నారులు సాంటా క్లాజ్ వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. క్రిస్మస్ పండుగ యొక్క ప్రాముఖ్యత, ప్రేమ, దయ, పంచుకునే మనసు వంటి విలువలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. చివరగా పిల్లలకు స్వీట్లు, బహుమతులు పంపిణీ చేయడంతో కార్యక్రమం ఆనందంగా ముగిసింది.
ఈ వేడుకలు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు పెంపొందించడంతో పాటు పండుగల ప్రాముఖ్యతను తెలియజేశాయి.





